

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
సోమవారం 9 ఫిబ్రవరి 2026 పేజీలు 8

# బిఆర్ఎస్, బిజెపికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి.

- ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మొద్దు.
- మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం.
- హస్తం గుర్తుకు ఓటు వెయ్యండి, అభివృద్ధికి బాటలు వేయండి.
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.





కల్వకుర్తి సూర్య న్యూస్ : బిఆర్ఎస్, బిజెపికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో స్థానిక నాయకులు, వార్డు అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ముందుగా పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం గడపగడపకు తిరుగుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వివిధ వార్డులలో కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలలో కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. అన్ని నియోజకవర్గాల్లో వంద పడకల ఆస్పత్రులు నిర్మించారని, కల్వకుర్తి నియోజవర్గంలో ఎందుకు వంద పడకల ఆసుపత్రి నిర్మించలేదో ప్రజలకు చెప్పాలని ఆయన ప్రశ్నించారు, మాయ మాటలు చెబుతూ పబ్బం గడిపారే తప్ప అభివృద్ధి ఎక్కడ చేయలేదని ఆయన మండిపడ్డారు. గతంలో అభివృద్ధి చేసి ఉంటే ఇప్పుడు ఇంత ఇబ్బంది ఉండేది కాదని దుయ్యబట్టారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నియోజవర్గానికి 1100 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

మిగతా 2లో

# పోలింగ్ స్లిప్పుల పంపిణీ త్వరగా పూర్తి చేయండి

- బిఎల్ఓ లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ ఆదేశం

- పదవ తరగతి పరీక్షలు భయపడకుండా సమయాన్ని వృధా చేయకుండా చదువుకోండి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని వీరన్నపేట , భూత్పూర్ మున్సిపాలిటీ , దేవరకద్ర మున్సిపాలిటీలో బి ఎల్ ఓ ల ద్వారా పోలింగ్ స్లిప్పులను పంపిణీ ప్రక్రియను పరిశీలించడం జరిగింది దేవరకద్ర ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేయు సామాగ్రిని పరిశీలించడం జరిగింది. కోయిలకొండ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ సందర్శించడం జరిగింది. అక్కడ పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్షలు దగ్గర పడుతున్నందున వారిలో ధైర్యాన్ని నింపుతూ పరీక్షలు సమయాన్ని సద్వినియోగం చేసుకొని



అన్ని సబ్జెక్టులలో ఎక్కువ మార్కులు సాధించే విధంగా ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయుల తో తెలుసుకొని భయపడకుండా పరీక్షలు రాసి మన జిల్లాలో ఉత్తీర్ణత శాతాన్ని ఈ సంవత్సరం పెంచాలని చెప్పడం జరిగింది తర్వాత అందరూ విద్యార్థినిలతో కలిసి మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలి
- డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్ :** ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో నిర్వహించిన పట్టణ ఎన్నికలలో పోలింగ్ శాతం తక్కువగా నమోదైన విషయాన్ని గుర్తుచేస్తూ ఈసారి ఎన్నికలలో పట్టణంలో ఈనెల 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే పోలింగ్లో అత్యధికంగా పోలింగ్ జరిగే విధంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయడం జరిగిందని ఒకటి రెండు హామీల విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని త్వరలోనే వాటిని కూడా అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ రెండేళ్ల కాలంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు గోబెల్ ప్రచారాన్ని చేస్తున్నాయని వాటిని పట్టించుకోవద్దని వాస్తవాలు కళ్ళముందే కనిపిస్తున్నందున ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ సమయంలో ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించుకొని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని కోరారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నందున వారితో కొట్లాడి అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను అమలు చేసేవారిని గెలిపించుకోవాలని కోరారు. ఆయన వెంట పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తదితరులు ఉన్నారు.



# బి ఆర్ ఎస్ నీ గెలిపించండి

## వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి నీ మేము చూపిస్తాం

- ఎం ఎల్ సి చల్లా వెంకటరామిరెడ్డి



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో ఎం ఎల్ సి చల్లా వెంకటరామిరెడ్డి ప్రచారం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు అడుగడుగునా జేజేలు పలికారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్




అబద్ధపు హామీలు ఇస్తున్నది ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కావున దయచేసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించి వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పని చేసే బి ఆర్ ఎస్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## బిఆర్ఎస్, బిజెపికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి.

(మొదటి పేజీ తరువాయి)







కల్వకుర్తి మున్సిపాలిటీకి ఇటీవల 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని రుజువు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు పేదలకు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ పేద ప్రజలను ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత పాలకులు ప్రజల నుండి దోచుకుని దాచుకున్న డబ్బులు పంచేందుకు మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు, బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ ఒక్కటేనని ఇది ఓటర్లు గమనించాలని ఎమ్మెల్యే సూచించారు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం దక్కించుకోవడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, కౌన్సిలర్ అభ్యర్థులు రాజేష్ కుమార్, ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఎజాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయకుమార్ రెడ్డి, 22 వార్డు ఇన్చార్జి సురభి వెంకటేశ్వరరావు, 18వ వార్డు ఇంచార్జ్ రాజేష్ రెడ్డి, పుస్తకాల రాహుల్, మాజీ వార్డు సభ్యురాలు లక్ష్మీ, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, నాయకులు సురేందర్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, సంజీవ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, బన్నే శీను, వెంకట్ రెడ్డి, బృంగి ప్రవీణ్, దీపక్, ముత్యం యాదవ్, కాలనీ ప్రజలు, తదితరులు ఉన్నారు.

## నారాయణ పేట మున్సిపాలిటీలో ప్రచారం చేసిన మల్ రెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** నారాయణ పేట మున్సిపల్ ఎలక్షన్లో భాగంగా మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్వేతా వెంకటేష్ కు మద్దతుగా ప్రచారం చేసిన మల్ రెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీకి ఓటేస్తే అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతామని ఓటర్ మహాశయులందరూ ఆలోచించి ఓటు వేయాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్వేత శివకుమార్ గ్రామ అధ్యక్షులు గోపాల్ సీనియర్ నాయకులు సాయిలు, రవీందర్ రెడ్డి, బాలరాజ్ అశోక్ అరవింద్ బోయిని, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ గెలవాలి.

### మహబూబ్‌నగర్ కార్పొరేషన్ 16వ డివిజన్ లో ఇంచార్జి ఎర్ర ఆనంద్, అనుప కృష్ణయ్య ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



**జడ్చర్ల సూర్య న్యూస్:** గ్రామాలు పట్టణాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అనుప కృష్ణయ్య, ఎర్ర ఆనంద్ అన్నారు. ఆదివారం మహబూబ్నగర్ మున్సిపాలిటీ 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుజాత ప్రచారంలో భాగంగా జడ్చర్ల శాసన సభ్యుడు జనంపల్లి అనిరుద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించే విధంగా రూపొందించాలని అందుకు పట్టణాలు, పల్లెలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ అశోక్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తుడి అనిల్ రెడ్డి, యువ నాయకుడు బదిమి ధృవ(మౌంటీ) తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి...అభివృద్ధి చేసి చూపిస్తా

### - 2వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పెద్ద గొల్ల నర్సింహులు యాదవ్





**పాలమూరు సూర్య న్యూస్:** ఆదరించి గెలిపిస్తే తనకున్న అనుభవంతో డివిజన్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని 2వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పెద్ద గొల్ల నర్సింలు యాదవ్ అన్నారు. కార్పొరేటర్ గా గెలిపించాలని ఆయన సతీమణి మాజీ జెడ్పిటిసి పి వసంత, కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి ఆదివారం శ్రీరామ కాలనీ, ఏనుగొండ బీసీ కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు.డివిజన్ లో సిసి రోడ్లు డ్రైనేజీలు మురుగు కాలువలు నిర్మాణం చేపట్టి డివిజన్ రూపు రేఖలు మారుస్తానన్నారు. అర్హులకు ఇల్లు, పింఛన్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు. అమూల్యమైన ఓటును గ్యాస్ సిలిండర్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి ఎస్ ఏ సంపత్ కుమార్ చొరవతో ఆర్ డి ఎస్ కెనాల్ కి సాగునీటి రాక



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఆర్ డి ఎస్ కెనాల్ కు నీటి రాక కోసం గత మూడు రోజుల క్రితం వడ్డేపల్లి ఐజ రాజోలి ప్రాంతాల రైతులు ఆర్డీఎస్ అధికారులను కలిసి ఆర్డీఎస్ ఆయకట్ట రైతులకు సాగునీటిని అందించాలని ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి, మాన్ దొడ్డి సర్పంచ్ బాబురావు మరి ఆ ప్రాంత రైతులు విన్నవించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి రోజుకు 3000 క్యూసెక్కుల నీటి చొప్పున పది రోజులపాటు ఇండెంట్ ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది. అందుకు అనుకూలంగానే ఆదివారం తెలంగాణకు సాగు నీరు చేరుకుంది . ఈ సందర్భంగా ఐజ రాజోలి వడ్డేపల్లి ప్రాంత రైతులు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కి ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామరెడ్డి కి మాన్దొడ్డి సర్పంచ్ బాబురావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి అలంపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్



**రాజోలి సూర్య న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ లో 5వ వార్డు అభ్యర్థి సంజన తరుపున ప్రచారం లో రాజగోపాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయం సాధించాలని, కాషాయ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలలో స్ఫూర్తి నింపుతూ బీజేపీ వైపు ప్రజలందరూ చూస్తున్నారు. మోదీ నాయకత్వం లో గ్రామీణ,పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామాలు పట్టణాల అభివృద్ధి జరిగితే వికసిత్ భారత్ సాధ్యం అని పాలమూరు చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం వేల కోట్ల నిధులతో జరుగుతుంది. బై పాస్ రోడ్ల నిర్మాణం జరుగుతుంది. మున్సిపాలిటీ ఎన్నికలలో వడ్డేపల్లి మున్సిపాలిటీ లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి. ప్రతి మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగురవేయండి. ప్రజలను కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వడ్డేపల్లి మున్సిపాలిటీకి పెద్ద ఎత్తిన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసే దిశగా మీతో అండగా ఉంటానని ప్రజలకు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అభ్యర్థులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాలుగోన్నారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో పరాజయం దిశగా జనజాగృతి అభ్యర్థులు

**గద్వాల్ సూర్య న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ ఎం ఎల్ సి చల్లా వెంకట్రామిరెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికలలో బి ఆర్ ఎస్ గెలుపు దిశగా అడుగులు వేస్తుంది అంతే కాకుండా జనాజాగృతి అభ్యర్థులు ప్రచారంలో చాల వెనక పడ్డారు కాంగ్రెస్ మరియు జనజాగ్రుతి అభ్యర్థులు తమ ప్రభావం చూపలేక పోతున్నారు ఈ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ దే గెలుపని ప్రజలు కోరుతున్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎరుకలి అశోక్ శనివారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జీవించాలని ఆశ లేదని చనిపోవాలని అనుకుంటున్నానని ముందే స్నేహితులకు ఇన్స్టాగ్రామ్ లో మెసేజ్ చేశాడు. దీంతో కంగారు పడిన అతని స్నేహితులు వెంటనే ఇంటికి వెళ్లి చూడగా తలుపులు వేసి ఉండడంతో కిటికీలను పగలగొట్టి లోపలికి వెళ్లి చూశారు అప్పటికే ఉరి వేసుకొని మరణించి ఉన్నాడు. అది చూసిన స్నేహితులు వెంటనే అతని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# డివిజన్ అభివృద్ధికి పాటు పడతా....గెలిపించండి

**- 25వ డివిజన్ బిజెపి అభ్యర్థి షేరి రతంగా పాండురంగారెడ్డి**



**పాలమూరు సూర్య న్యూస్:** డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చానని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కార్పొరేటర్‌గా గెలిపించాలని 25వ డివిజన్ బిజెపి అభ్యర్థి షేరి రతంగా పాండురంగారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మహిళలు, అభిమానులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని కాలనీలు వీధుల్లో అవసరమున్న సిసి రోడ్లు,డ్రైనేజీలు, మంచినీటి సదుపాయం మౌలిక వసతుల ను కల్పిస్తానని చెప్పారు. అర్హులైన పేదలకు ఇల్లు, పెన్షన్లు ఇప్పిస్తానని చెప్పారు. అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న

**21 డివిజన్ బిజెపి అభ్యర్థి గుండా సంతోష్**



**పాలమూరు సూర్య న్యూస్:** 21 డివిజన్ బిజెపి అలపర్చిన అభ్యర్థి గుండా సంతోష్ ప్రచారం చేయడంలో దూసుకుపోతున్నారు. కమలం గుర్తుకు ఓటేసి కార్పోరేటర్ గా గెలిపించాలని కోరుతూ అభిమానులతో కలిసి ఆదివారం డివిజన్లో డప్పు చాటింపుతో ప్రదర్శన చేపట్టారు. యువకులు మహిళలు బిజెపికి ఓటు వేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి మాట్లాడుతూ డివిజన్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందిస్తానని తెలిపారు. బిజెపి గెలుపుతోనే డివిజన్ ను శరవేగంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.

# ప్రజాసేవ కోసం అవకాశం ఇవ్వండి

**- 8వ డివిజన్ బీ ఆర్ ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతి నరేందర్**



**పాలమూరు సూర్య న్యూస్:** ప్రజాసేవ కోసం ముందుకు వచ్చిన తనకు ఓటు వేసి గెలిపించాలని 8వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతీ నరేందర్ అన్నారు. ఆదివారం 8వ డివిజన్ పరిధిలోని పాలకొండ పలు కాలనీలో గడపగడప తిరుగుతూ ప్రచారం చేపట్టారు.కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు బరిలో నిలిచామని చెప్పారు. అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించండి....

**- 5వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి లలిత భానుచందర్**





**పాలమూరు సూర్య న్యూస్:** మీ బిడ్డగా ఆశీర్వదించండి...డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని 5వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి లలిత భానుచందర్ అన్నారు. ఆదివారం ఆమె ఆమె కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు మహిళలు, కుటుంబ సభ్యులతో ఓటర్లను కలుస్తూ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. సేవాగుణం కలిగిన కుటుంబం నుండి మీ ముందుకు వచ్చానని, ఇచ్చిన మాట తప్పకుండా, అభివృద్ధికి పాటు పడతాను అన్నారు. డివిజన్లో అన్ని కాలనీలు సిసి రోడ్లు, డ్రైనేజీలు, మురుగు కాలువలు ఏ ర్పా ట ు చేస్తానని, అర్హులకు ఇండ్లు పింఛన్లు ఇప్పించి ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ జెండాలు చేతబట్టి ఎదిర వీధుల్లో చేపట్టిన ప్రదర్శన లో చేతి గుర్తుకు ఓటెయ్యాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థి ఆదివిష్ణును గెలిపించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు**



**పాలమూరు సూర్య న్యూస్:** నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసి పరిష్కారం కోసం కృషి చేసే సిపిఎం పార్టీ నాయకుడు ఆది విష్ణువర్ధన్ ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి కార్పొరేటర్ గా గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు కోరారు. మహబూబ్ నగర్ మున్సిపల్ 10వ వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 10వ వార్డులో సీపీఐ(ఎం) అభ్యర్థి ఆది విష్ణు వర్ధన్ ని గెలిపించలంటూ పాత పాలమూరు,బాలాజీ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా అధికారంలో ఉన్న పార్టీలకు ప్రజలు అవకాశం ఇచ్చారని, కానీ 10వ వార్డు సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లు, వీధి దీపాల వంటి కనీస వసతుల కోసం సిపిఎం అనేక ఆందోళనలు చేసిందని గుర్తు చేశారు. వర్షకాలం లో చిన్నా, చిన్నా వర్షాలకు మురుకి కాలువలు నిండి ఇండ్లల్లోకి వస్తున్నాయని అన్నారు ఎన్నిసార్లు అధికారులు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. సిపిఎం అభ్యర్థి ఆది విష్ణు గెలిస్తే తప్పకుండా సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు పాత పాలమూరు లో ఉన్న సమస్యలు పరిస్కారం కావాలంటే సీపీఐ(ఎం) పోరాటాలే కీలకమని పేర్కొన్నారు. డబ్బులకు ఆశపడి ఓటును అమ్ముకోవద్దని, అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలిచే అది విష్ణు వర్ధన్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు, కిల్లే గోపాల్, కురుమూర్తి, సిపిఎం నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్,ప్రశాంత్, భరత్, నందు,జగన్ పాల్గొన్నారు.

# నేడు సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారం ముగించాలి

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ డి. జానకి**




**పాలమూరు సూర్య న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచారం నేడు సాయంత్రం 5.00 గంటలతో పూర్తిగా ముగుస్తుందని ఎస్పీ డి.జానకి ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఎన్నికల ప్రచార నిమిత్తం బయటి ప్రాంతాల నుండి వచ్చిన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రచార సిబ్బంది మరియు ఇతరులు అందరూ తప్పనిసరిగా సాయంత్రం 5.00 గంటల లోపు తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటనలో హెచ్చరించారు. నిర్దేశిత సమయం అనంతరం జిల్లాలో రోడ్లపై ప్రచారం చేయడం సభలు, ర్యాలీలు, నినాదాలు వాహనాల ద్వారా ప్రచారం గుంపులుగా సంచరించడం వంటి చర్యలు చేపట్టినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రచారం ముగిసిన తరువాత కూడా నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రచారం కొనసాగించినట్లయితే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన శిక్షలకు లోనవ్వాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు.ప్రజలు రాజకీయ పార్టీలు శాంతియుత, న్యాయసమ్మత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా...

**- 22 వ డివిజన్ బిజెపి అభ్యర్థి మర్రి జ్యోతి రాఘవరెడ్డి**



**పాలమూరు సూర్య న్యూస్:** ఒక్కసారి బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి కార్పొరేటర్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని 22వ డివిజన్ బిజెపి అభ్యర్థి మర్రి జ్యోతి రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం పద్మావతి కాలనీ, ధనలక్ష్మి కాలనీలో, పంచముఖి ఆంజనేయస్వామి కాలనీలో గడపగడప తిరుగుతూ ప్రచారం చేపట్టారు. కమలం గుర్తుకు ఓటేసి కార్పొరేటర్ గా గెలిపిస్తే సిసి రోడ్లు, మురుగు కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మంచినీటి వసతి తో పాటు డివిజన్ సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎంపీ డీకే అరుణ సహకారంతో కేంద్ర నిధులు తెప్పించి అభివృద్ధికి పాటు పడతానని చెప్పారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

# ఎన్నికల సందర్భంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు






**పాలమూరు సూర్య న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి వెంకటేశ్వర్లు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం మరియు ఇతర ఉచిత వస్తువుల (ఫ్రీబీస్) పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరగేందుకు తోడ్పడాలని డిఎస్పి కోరారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
9 ఫిబ్రవరి 2026

## అమ్మవారి విగ్రహానికి 1,01 లక్ష విరాళం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలోని భోగ మహేశ్వరం ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు భారీ విరాళం దాతలు హైదరాబాదుకు చెందిన డాక్టర్ మధుమూర్తి గాయత్రి దంపతులు 1,01,116 రూపాయల విరాళం ఆదివారం నిర్వాహకులకు అందించారు. భవిష్యత్తులో విగ్రహ ఏర్పాటుకు భవిష్యత్తులో మరిన్ని సేవలు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా దాతలు నిర్వాహకులకు తెలిపారు.

## రామన్నపల్లి తండాలోత్రాగునీటి సమస్య తీరుస్తా. సర్పంచ్ వాసు రాథోడ్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న రామన్నపల్లి గ్రామపంచాయతీలో ఉన్న తాండాలలో త్రాగునీటి సమస్య తీర్చడమే నా లక్ష్యమనిసర్పంచ్ వాసు రాథోడ్ తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ,గ్రామపంచాయతీలో ఉన్న కల్వకుంట్ల తండాలో జిపి నిధుల నుంచి నూతన బోర్ వేయడంతో పుష్కలంగా నీళ్లు పడ్డాయని తెలిపారు. అదేవిధంగా బోరు మోటర్ ద్వారా తండాకు త్రాగునీరు అందించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీలో ఉన్న తండాలలో ఉన్న సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యమైన తెలియజేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన యువకులు



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన వన్నం మన్యం, ఉప్పరి రామచంద్రయ్య, గాదం లక్ష్మమ్మలు ఆదివారం మృతి చెందారు. ఒకే రోజు ముగ్గురు వ్యక్తులు మృతి చెందడం తో గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా స్థానిక యువకులు మహేష్ యాదవ్, టి. శ్రీనివాసులు, మహేందర్, ఎలుసారి బాలరాజు, టి.వెంకటేష్ యాదవ్, వాకిటి ఆంజనేయులు, టి భాస్కర్ యాదవ్, రాములు యాదవ్, నరేష్ యాదవ్, ఎం డీ తహేర్ లు మృత దేహాలకు నివాళులు అర్పించి, బాధిత కుటుంబాలను ఓదార్చి వారు ఏర్పాటు చేసుకున్న మానవసేవే మాధవసేవ యూత్ ద్వారా ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 5000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక యువకులను అభినందించారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన మాజీ జడ్పీటీసీ

**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన వన్నం మన్యం, ఉప్పరి చంద్రయ్య లు ఆదివారం అనారోగ్యంతో చిన్న వయసులోనే మృతి చెందడంతో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి ఆదివారం మృతదేహాలకు నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. మృతదేహాలకు నివాళి అర్పించిన వారిలో సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,ఖాజామైనొద్దిన్ తదితరులు ఉన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**నవాబుపేట్ సూర్య న్యూస్:** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ జెసిబిని శనివారం రాత్రి నవాబుపేట పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కారుకొండ గ్రామ శివారులో గల ఉదండాపూర్ డ్యాంలో ఖానాపూర్ గ్రామం,జడ్చర్ల మండలానికి చెందిన చాకలి నరసింహులు(38)అనే వ్యక్తి యొక్క టిప్పర్ లో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అన్సారి(32)అనే జెసిపి డ్రైవర్ సహాయంతో ఉదండాపూర్ డ్యాంలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై విక్రమ్ హెచ్చరించారు.

## అయిజ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: ఎంపీ మల్లు రవి, సంపత్ కుమార్





**ఐజ సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అయిజ పట్టణంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథిగా పాల్గొనగా, మాజీ ఎమ్మెల్యే మరియు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. అయిజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీ అభివృద్ధిపై స్పందిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే, కాలనీలో ఒక్క గుడిసె కూడా లేకుండా అందరికీ పక్కా ఇళ్లు నిర్మించే బాధ్యత నాది అని సంపత్ కుమార్ హామీ ఇచ్చారు. పట్టణ ప్రగతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బి. జ్యోతి తరఫున ఎంపీ మల్లు రవి ర్యాలీ నిర్వహించి, ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి, అయిజను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓట్లు అడగండి. : ఎంపీ డీకే అరుణ



**పెబ్బేరు సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు కేంద్రమే నిధులు సమకూరుస్తుందని.. వికసిత్ భారత్ పేరిట గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి వెల్లివిరుస్తుందని బీజేపీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్, ఎంపీ డీకే అరుణ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఆమె మాట్లాడారు. పెబ్బేరుకు ప్రధాన ఆదాయవనరైన సంతను కబ్జా చేసినోళ్లకు మీరు ఓట్లు వేయొద్దని.. సంత స్థలం సంతకే దక్కాలని పోరాడిన బీజేపీకి ఓటు వేయాలని ఆమె తెలిపారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని అన్నారు. రేషన్ బియ్యం నుంచి ఇందిరమ్మ ఇండ్ల వరకు కేంద్రం నిధుల ద్వారానే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ఎన్నికలకు ముందు రూ.2000 పింఛన్ను 4000 రూపాయలు ఇస్తానని మోసం చేసి చెప్పి ఇప్పటిదాకా పెంచలేదని. ఆమె విమర్శించారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో కేంద్రం 5 కిలోలు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 1 కిలో ఇస్తుందని గుర్తు చేశారు. ప్రపంచస్థాయిలో భారతదేశం అభివృద్ధి విషయంలో అగ్రగస్థానంలో ఉండాలంటే కేంద్రంలో ఉన్న బీజేపీకే ఓటు వేయాలని అభ్యర్థించారు. బీజేపీ అభ్యర్థులను. భారీ మెజార్టీతో గెలిపిస్తే కేంద్రం నుంచి వచ్చే నిధుల ద్వారా పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్ అభ్యర్థులు కృషి చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి నాయకులు. మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తాము

### - 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భానునాయక్..





**కోస్గి సూర్య న్యూస్ :** కోస్గి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 4వ వార్డు అభ్యర్థిగా తనను ఆదరించి గెలిపించాలని 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భానునాయక్ అన్నారు.ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సంపల్లి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు సంజీవ రెడ్డి,కృష్ణ నాయక్ లతో కలిసి ఇంటింటికి వెళ్లి. ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయ్యారని అన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా ఎనుముల తిరుపతి రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నారు కాబట్టి వారిద్దరి సహకారంతో 4వ వార్డును సంపూర్ణ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కోస్గి మున్సిపాలిటీ లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీలు ,వివిధ అభివృద్ధి నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు,.సంపల్లి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ చేతి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా...

### - ప్రచారం జోరు పెంచిన ఏడవవార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నవీద్ పాషా...







**మక్తల్ సూర్య న్యూస్ :** మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే ఏడవ వార్డు ను అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీద్ పాషా అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏడవ వార్డులో విస్తృతంగా మద్దతు దారులతో కలిసి ఇంటిటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నవీద్ పాషా మాట్లాడుతూ... మక్తల్ మున్సిపల్ ఏడవ వార్డు బిఆర్ఎస్ పార్టీ పెద్దలు నా మీద నమ్మకంతో బి పార్మ్ ఇచ్చిందుకు నమ్మకంతో పార్టి పెద్దల సహకారంతో ఏడవ వార్డు ప్రజలు నాకు సహకరించి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తో సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అన్ని అబద్దాలు అని వారి మాటలు నమ్మి మోసపోవద్దని.నన్ను గెలిపిస్తే వార్డు పరిధిలో పూర్తి స్థాయి అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కేవలం బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని నవీద్ పాషా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఏడవ వార్డులో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు వేసి రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో ఏడవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నవీద్ పాషా అన్నారు .అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ నిజం పాషా తనయుడు జుబేర్ పాషా, అభ్యర్థి మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

## - 16వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి కేతావత్ శివమ్మ రవి మేస్త్రి విస్తృత ప్రచారం



**పాలమూరు సూర్య న్యూస్:** 16 వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి కేతావత్ శివమ్మ రవి మేస్త్రి ఆదివారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బోయపల్లిలో మహిళలు,యువత, అనుచరులతో కలిసి గడపగడప తిరుగుతూ గ్యాస్ సిలిండర్ గుర్తు చూపిస్తూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కష్టజీవిగా, ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బరిలో నిలిచానని తెలిపారు. తనను గెలిపిస్తే గ్రామం, తండాల్లో డ్రైనేజీలు, సిసి రోడ్లు,మురుగు కాలువలు ఏర్పాటు చేసేందుకు అహర్నిశలు పనిచేస్తానని చెప్పారు. పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## 2 వ డివిజన్ బి ఆర్ ఎస్ అభ్యర్థి శాంతి కుమార్ గెలుపును కాంక్షిస్తూ కదిలిన గులాబీ దండు



**పాలమూరు సూర్య న్యూస్:** 2 వ డివిజన్ బి ఆర్ ఎస్ అభ్యర్థి చెరుకు శాంతి భూషణ్ గెలుపును కాంక్షిస్తూ బి ఆర్ ఎస్ యువకులు గులాబీ జెండా చేతబట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఆదివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శాంతి భూషణ్ మాట్లాడుతూ ఒక్కసారి కార్పొరేటర్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీ ఆర్ఎస్ పరిపాలనలోనే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని,తనను కార్పొరేటర్ గా గెలిపిస్తే మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

### -డప్పు దరువుతో వినూతన ప్రచారం

### - 6వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి అనుపటి రామస్వామి



**పాలమూరు సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని 6వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి అనుపటి రామస్వామి అన్నారు. ఆదివారం ఆయన నాయకులు, అభిమానులు యువకులు మహిళలతో కలిసి డప్పు దరువు వేస్తూ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఇంటింటా తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్పొరేటర్ గా తనను ఆదరించి గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి అధిక నిధులు తీసుకొస్తానని చెప్పారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా అన్నారు.డివిజన్లో 33 కెవి లైన్ తొలగింపు చేస్తానని, డ్రైనేజీలు, మురుగు కాలువలు ఏర్పాటుచేసి పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుతానన్నారు. అర్హులైన పేదలకు ఇల్లు, పింఛన్లు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఇతరులు చెప్పే కల్లిబొల్లి మాటలకు మోసపోకుండా చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా...







**మక్తల్ సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో రెండవ వార్డులో నన్ను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిస్కిన్ నాగరాజు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రెండవ వార్డులో విస్తృతంగా ఇంటిటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టి పెద్దల సహకారంతో రెండవ వార్డు ప్రజలు నాకు సహకరించి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు స్థానిక ఎమ్మెల్యే మంత్రి సహకారంతో రెండవ వార్డు పరిధిలో పూర్తి స్థాయి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఇప్పటికే డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు .ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని నాగరాజ్ అన్నారు.వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు వేసి రోడ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు.కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో రెండవ వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మిస్కిన్ నాగరాజు అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థి మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

# పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన

**- జిల్లా వ్యాప్తంగా 3343 మంది హాజరు...**

**- పేట జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం : షేర్ కృష్ణారెడ్డి...**







**మక్తల్ సూర్య న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులకు షేర్ కృష్ణారెడ్డి పారిజాత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ కు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది.జిల్లాలోని ప్రతి మండల కేంద్రంతో పాటు అదనంగా కొన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లావ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాలలో కలిపి 3343 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో జరిగిన ఈ పరీక్షలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఒత్తిడి లేకుండా రాణించేందుకు ఇలాంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు.2002 నుండి రెండు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఈ పరీక్షలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు అందరి సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నారాయణపేట జిల్లాను విద్యారంగంలో మొదటి స్థానంలో నిలబడమే లక్ష్యంగా పోటీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఎస్ఓ నాగార్జున్ రెడ్డి, జిహెచ్ఎం సురేష్ కుమార్, తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రవీందర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్,జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, రవీందర్ రెడ్డి, రామ్మోహన్, మండలాల అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు,రాకేష్, రమేష్,బాబు రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుతోనే నగరం అభివృద్ధి

### - 21వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి జి.రాజేందర్ రెడ్డి





**పాలమూరు సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని 21 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి జి రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ నాయకులు, అభిమానులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని డివిజన్ అభివృద్ధికి చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. అంతర్గత రోడ్లన్నీ సిమెంటు రోడ్లుగా మారుస్తానని ఊరగుట్ట నాయి బ్రాహ్మణ నాలుగో తరగతి ఉద్యోగుల ఇళ్ల మధ్య రోడ్లు వేసేందుకు కృషి చేస్తానని, విద్యుత్ స్తంభాలను సరిచేసి వీధిలైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు వచ్చేలా కృషి చేస్తానని, ఆంజనేయ స్వామి దేవాలయం ప్రహరీ షెడ్డు, కమ్యూనిటీ హాల్ అవసరమని, డివిజన్లోని అన్ని కుటుంబాల పిల్లలను ఉన్నత చదువులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తానని చెప్పారు. అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి కార్పొరేటర్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# నాయకుడిగా కాదు... సేవకుడిగా పని చేస్తా...

### - 20 వ డివిజన్ బిజెపి అభ్యర్థి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** నాయకుడుగా కాదు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవకుడుగా పనిచేస్తానని 20వ డివిజన్ కార్పొరేటర్ బిజెపి అభ్యర్థి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పార్టీ శ్రేణులు, యువకులతో కలిసి డివిజన్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలోని ఓటర్లను కలుసుకొని అభివృద్ధి కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాట్లాడుతూ తాను కార్పొరేటర్ గా గెలిస్తే ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ కెమెరాలు, మౌలాలిగుట్ట ప్రజల కోసం రైల్వే అండర్పాస్ ఏర్పాటు చేస్తానని, దోపిడీ లేని అవినీతి రహిత పాలన అందిస్తానన్నారు. డివిజన్ ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

# డబుల్ బెడ్ రూం.. డబుల్ సమస్యలు.!

- తాగునీరు, డ్రైనేజీ లేక లబ్ధిదారుల ఆవేదన
- కనీస వసతులకు నోచుకొని లబ్ధిదారులు
- ఎన్నిసార్లు వినతులిచ్చినా ఫలితం లేదని ఆవేదన





మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 08) : పేదల సొంతింటి కల నెరవేరిందని ప్రభుత్వం చెప్పుకుంటున్నా, ఆ ఇళ్లలో జీవించే వారి కష్టాలు మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల్లో వెల్లువెత్తున్నాయి. గత ఆరు నెలలుగా డబుల్ బెడ్ రూం ఇళ్లలో లబ్ధిదారులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇల్లు ఉన్నా సౌకర్యాలు లేని పరిస్థితిలో వారి జీవితం నిత్య పోరాటంగా మారింది.

తెల్లవారుజామునే నీటి కోసం మహిళలు బిందెలు పట్టుకొని కాలనీ బయటకు వెళ్లాల్సి వస్తోంది. వేసవిలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం లేకపోలేదు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దుర్వాసన, దోమల బెడద అధికమై చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ వీధి దీపాలు లేకపోవడంతో కాలనీలో భయాందోళన గురౌవుతున్నామన్నారు. ఇళ్లు వచ్చిన ఆనందం ఉన్నప్పటికీ , కనీస వసతులు లేకుండా ఇళ్లలో నివసించడం కష్టంగా మారిందని వారు వాపోయారు. కనీస వసతులు, పరిసరాలు పరిశుభ్రం లేక అవస్థలు పడుతున్నారు. కనీస వసతులు కల్పించాలంటూ గత కొన్ని నెలలుగా సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా, నేటికి అధికారుల్లో స్పందన లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించి తమ సమస్యలు పరిష్కరించాలని డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

### చీకట్లోనే ఉంటున్నాం..



★ ఏర్పుల పూజ, మంచాల

డబుల్ బెడ్ రూం ఇళ్లలో మేము గత ఆరు నెలలుగా ఇక్కడే చీకట్లోనే ఉంటున్నాము. కాలనీలో ఒక్క విద్యుత్ దీపం కూడా లేదు, సూర్యుడు అస్తమించగానే చీకటి మమ్మల్ని చుట్టేస్తుంది. మహిళలు బయటకు రావాలంటే భయం, పిల్లల్ని ఒంటరిగా బయటకి పంపలేని పరిస్థితి. ప్రభుత్వం ఇచ్చినా ఇల్లు అయినా, మేము ఇప్పటికీ చీకట్లోనే ఉంటున్నాం.

### విష సర్పాలు వస్తున్నాయి..

★ ఎండీ షబానా, లింగంపల్లి



కాలనీలో వెలుగులు లేవు.. డ్రైనేజీ లేదు.. చుట్టూ పొదలు పెరిగిపోయాయి. రాత్రి అయితే విష సర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయి. పిల్లల్ని చూసుకుంటూ భయంతో రాత్రిళ్లు నిద్రపోలేని పరిస్థితి. ప్రాణాల రక్షణ కూడా మా బాధ్యతే అన్నట్టుగా మారింది.

### ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి :

★ పల్లాటి కుమార్, నోముల



స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల వద్దకు వచ్చి, సర్పంచ్ ఎన్నికలు అయిపోగానే కాలనీలో అన్ని వసతులు కల్పిస్తానని చెప్పారు. ఎన్నికలు అయిపోయి కూడా నెల రోజులు కావస్తోంది, కాలనీలో కనీస వసతులు కల్పించి, ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలి.

# పార్కు స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- సర్పంచ్ దేవేందర్ నాయక్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్



మహేశ్వరం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): మహేశ్వరం మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో మైలార్ భాయ్ తండాలో ఉన్న డిటిపిసి వెంచర్లు రోడ్డును గ్రామపంచాయతీ కేటాయించిన పార్కు స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ దేవేందర్ నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆదివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ గంగారం తండాకు చెందిన మునవత్ పూర్య కుటుంబ సభ్యులు పార్కు స్థలానికి కబ్జా చేసి రోడ్డును తవ్వి వరి నాటాడని గ్రామ సర్పంచ్ వెళ్లి అడగగా ఈ పొలము నాది ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని పొంతన లేని సమాధానం చెప్పాడని దేవేందర్ నాయక్ వివరించారు సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గంతో వెళ్లి మహేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ వెంకటేశ్వర్లు రైతు పూర్యాను పిలిపించి విషయాన్ని అడుగు తెలుసుకున్నాడని ఆయన పేర్కొన్నారు. పార్కు స్థలాన్ని కబ్జా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని సీఐ తెలపడంతో వారి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఇకపై ఆ రోడ్డు విషయాని కానీ పార్కు స్థలాన్ని జోలికి వెళ్ళమని ఒప్పుకొని పత్రం రాసి సంతకాలు చేశారని అట్టి ఒప్పంద పత్రాన్ని సర్పంచ్ దేవేందర్ నాయక్ అప్పగించినట్లు తెలిపారు. సిఐ వెంకటేశ్వర్లతో ఇకపై మేము పొలం జోలికి వెళ్ళమని వెళ్తే మాపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులతో అందరూ తెలిపారని ఆయన వివరించారు. వరి నాటినందుకుగాను పదివేల నష్టపరిహారం కూడా తీసుకున్నారని తెలిపారు. మరుసటి రోజు ఆదివారం ఉదయం సర్పంచ్ దేవేందర్ నాయక్ రోడ్డు కోసం మట్టి పోయించి లెవెల్ చేస్తున్న తరుణంలో రైతు కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బందిపై కర్రల, గొడ్డలితో దాడి చేయడానికి వచ్చారని జెసిపి డ్రైవర్ పై దాడి చేయడానికి వెళ్లడంతో అతను అక్కడి నుంచి పారిపోయాడని సర్పంచ్ తెలిపారు. పూర్య కుటుంబం సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం తహసిల్దార్ అప్పలనాయుడు సిఐ వెంకటేశ్వర్లకు ఫిర్యాదు చేశారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామానికి చెందిన వద్దే బాలమ్మ గత వారం రోజుల క్రితం సహదేవి సముద్రం చెరువులోపడి మృతి చెందింది. బాలమ్మ మృతి విషయం స్థానిక నాయకుల ద్వార తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు త వంతు సహకారంగా మృతు రాలి కుటుంబానికి 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా లింగరావుపల్లి సర్పంచ్ శతాబ్ది టౌన్‌షిప్‌చైర్మెన్ కాసు శ్రీనివాస్‌రెడ్డి మృతిరాలి కుటుంబానికి మనోధైర్యాన్ని అందిస్తు బాదిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తన వంతు సహకారంగా 4వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రంలో మాజీ ఎంపిటీసి అంబాజీ, నాయకులు వద్దే రాజు, పులిజాల విష్ణు, లకుమల్ల అజయ్, వద్దే రాము, భీమయ్య, కృష్ణయ్య, శ్రీకాంత్, రవి, పాల్గోన్నారు.



## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కందుకూరు నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (పిభ్రవరి 08): తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్, కార్పోరేషన్ల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్,టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచారకమిటీ సభ్యులు సరికొండ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగేందర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్‌ను ప్రారంభించిన సర్పంచ్, నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్( పిభ్రవరి 08): కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామంలో నూతన బోర్ మోటర్‌ను సర్పంచ్ మల్లేపల్లి బాల్‌రాజ్, మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆదివారం గ్రామంలోని 6 వ వార్డులో వార్డు సభ్యులు డేరంగుల ఆంజనేయులు తన సొంత నిధులతో బోరు వేసి నల్లాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కందడి నరేష్, మమత భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షుడు బండ పరమేష్,ఉపాధ్యక్షుడు కళ్లెం ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సులేమాన్, వెంకట్‌రెడ్డి, నీలం వెంకటేష్,సయ్యద్ అజీజ్, డి.రవిందర్, విఠల్, జంగయ్య, బండ మహేష్,డి.జంగయ్య, రాజు, మల్లేష్, కొండల్, మహేష్ గౌడ్, రాజు,సురేష్, రావిచెట్టు అరుణ్,దయాకర్, కమ్మరి శ్రీను,మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని నీటి సమస్యను తీర్చినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వార్డు సభ్యునికి స్నేహితుల ఘన సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 08) : ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యునిగా ఘన విజయం సాధించిన దాసరి కృష్ణను అతని స్నేహితులు ఘనంగా సన్మానించారు. మండలంలోని నోముల గ్రామంలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కృష్ణను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మద్దతుతో విజయం సాధించిన మిత్రుడు కృష్ణ ప్రజా సేవలో ముందుండాలని, వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని స్నేహితులు ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మర్యాల బాలకృష్ణ, చింతకింది శంకర్, నల్ల రంజిత్ కుమార్, మంగళారం నాగరాజు, చిమనమోని శ్రీకాంత్, పుట్ట శంకర్, గంట శివ ప్రసాద్, ఎండీ ఫయాజ్, దండు ప్రవీణ్, పల్లాటి ప్రశాంత్, నల్ల మహేష్, ఐతరాజు భాను, చింతకింది ఆంజనేయులు, ఐతరాజు శ్రీకాంత్, దండేట్కర్ అక్షయ్, పల్లాటి మధు, నల్ల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా..

- 15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మీదిగడ్డ శ్రీనివాస్


ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ 15వ వార్డు అభ్యర్థి మీదిగడ్డ శ్రీనివాస్



ఓటును అభ్యర్థిస్తున్న మీది గడ్డ శ్రీనివాస్


మీది గడ్డ శ్రీనివాస్ 15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి

**పరిగి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08):** ఒక్క సారి వార్డు కౌన్సిలర్‌గా అవకాశం కల్పించి గెలిపిస్తే 15వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని 15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మీది గడ్డ శ్రీనివాస్ కోరారు. ఆదివారం వార్డులో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించడంతో పాటు అభివృద్ధి కార్యక్ర మాలు చేపడతామ న్నారు. ఈసారి ఎన్నిక ల్లో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. వార్డులో అందరికీ అందుబాటులో ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా, మీ ఇంటి మనిషిగా భావించి ఆదరించాలని కోరారు. మీరు ఓటు వేసి గెలిపించాక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా పనిచేస్తానన్నారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపించండి

- 5వ వార్డు అభ్యర్థి స్రవంతి శ్యామ్ రెడ్డిని గెలిపించండి
- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్‌, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08):** బిజెపి అభ్యర్థులను గెలిపించాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డ్ కొత్రేపల్లి లో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి స్రవంతి శ్యామ్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి స్రవంతిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తారని చెప్పారు. బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే తన ఎంపి ల్యాండ్ నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యుడు వడ్ల నందు, నాయకులు శ్యాంరెడ్డి, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# నా బిడ్డను ఆశీర్వదించండి

- వికారాబాద్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08):** నా బిడ్డను ఆశీర్వదించండి వికారాబాద్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా వికారాబాద్ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆదివారం ఆయన మున్సిపల్ ఎన్నికల





ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులకు మద్దతుగా 9, 3, 5, 4, 6, 2, వార్డుల పరిధిలోని సాయిబాబా కాలనీ, ఎన్నేపల్లి, కొత్రేపల్లి, శివారెడ్డి పేట్, వెంకటాపూర్ తాండా, ధన్నారం లలో రోడ్ షో నిర్వహించి ఇంటింటికీ వెళ్ళి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు, తను స్థానిక శాసనసభ్యుడుగా రాష్ట్ర స్థాయిలో స్పీకర్ హోదాలో ఉన్నామని తెలిపారు. నా కూతురు గడ్డం అనన్య మున్సిపల్ చైర్మన్ హోదాలో ఉంటుంది, మీ వార్డు కౌన్సిలర్ కూడా కాంగ్రెస్ పార్టీ నుండి ఉంటే మీ కాలనీలు అభివృద్ధి అవుతాయన్నారు. వేరే పార్టీకి ఓటు వేసి వృధా చేసుకోవద్దు అని ఆయన సూచించారు. ఆలోచన చేసి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇప్పటికే వికారాబాద్ పట్టణ అభివృద్ధికి వంద కోట్ల రూపాయలు మంజూరు చేయించానని తెలిపారు. మరో 270 కోట్లు త్వరలోనే మంజూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు. నా బిడ్డను ఆశీర్వదించండి అని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఈదనోళ్ల సుజాత, యాదమ్మ, బక్క అర్చన యాదగిరి, అబ్దుల్ ఖలేద్, నే నేనావత్ జమునాబాయి కిషన్ నాయక్, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రజల కష్టాల్లో తోడుంటుంది

- బీఆర్ఎస్ అభ్యర్థి శివనోళ్ల చంద్రకళ భాస్కర్‌ను గెలిపించండి
- మాజీ ఎమ్మెల్యే సతీమణి ప్రతిమ రెడ్డి


సయ్యద్ మల్కాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కొప్పుల ప్రతిమ రెడ్డి


ఓటును అభ్యర్థిస్తున్న కొప్పుల ప్రతిమ రెడ్డి

**పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08):** అందరికీ అందుబాటులో ఉండే శివనోళ్ల చంద్రకళ భాస్కర్ ను 4వ వార్డు బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా భారీ మెజార్టీతో గెలిపించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి కొప్పుల ప్రతిమ రెడ్డి కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం 4వ వార్డు సయ్యద్ మల్కాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రజలకు ఏ కష్టం వచ్చిన తోడుండే వ్యక్తిత్వం గల వ్యక్తి శివన్నోళ్ల చంద్రకళ భాస్కర్ అని అన్నారు. గతంలో శివనోళ్ల భాస్కర్ సర్పం చ్‌గా ఉన్నదమయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇప్పుడు శివన్నోళ్ల చంద్రకళ భాస్కర్ ను కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రజలందరూ కలిసి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.


బిఆర్ఎస్ పార్టీ 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శివనోళ్ల చంద్రకళ భాస్కర్

# 11వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

- పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి



**పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08):** పరిగి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డులో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిగి మున్సిపల్ గత బిఆర్ ఎస్ హయంలోనే అభివృద్ధి చేశారని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే మీలో ఒకడు మీ ఇంటి మనిషిలా భావించి ఓటేయాలన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మవద్దని ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో మోసపోకుండా బిఆర్ ఎస్ పార్టీ కార్డు గుర్తు కు ఓటు వేసి ఎక్బాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## పదవ తరగతి విద్యార్థులకు పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్



**మరికల్ సూర్య న్యూస్:** పదవ తరగతి విద్యార్థులకు షేర్ కృష్ణారెడ్డి పారిజాత ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ పరీక్ష ఎంతో ఉత్సాహంగా రాశారు. ఈ పరీక్ష 2002 సంవత్సరం నుంచి రెండు దశాబ్దాలుగా నిర్విరామంగా కొనసాగుతున్నది. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీ పరీక్షలోమరికల్ మండలం నుండి 250 విద్యార్థులు పాల్గొని పరీక్ష రాయడం జరిగింది. ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటూ వారి యొక్క నైపుణ్యాన్ని వెలిగి తీసే విధముగా ఉంటుందని తెలిపారు. ఈ పోటీ పరీక్ష ఫలితాలను త్వరలోనే ప్రకటించి విజేతలకు బహుమతులు అందించబడుతుందని తెలియజేశారు. ఈ మండలంలో పరీక్ష నిర్వహణలో పాల్గొన్నవారు టి పి యూ ఎస్ బాధ్యులు రవి వర్మ,విశ్వనాథ్ గౌడ్, రవీందర్ నాయక్,అశోక్ రెడ్డి,రఘు రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో మంచినీటి సమస్యను రానివ్వను గ్రామ సర్పంచ్ గొనేల వెంకటయ్య



**మద్దూరు సూర్య న్యూస్ :** దుప్పటి గట్టు గ్రామంలో ముందస్తుగా వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామంలో మంచినిటి సమస్య తలెత్తకుండా సర్పంచ్ గొనేల వెంకటయ్య వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో గ్రామంలోఉన్న బోరు బావిలో సింగల్ ఫేస్ మోటర్ వేయడం జరిగింది గ్రామంలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్య క్రమంలో వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మార్కెట్ లో వేరుశనగకు భారీ ధర.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో ఆదివారం వేరుశనగ ధరలు రికార్డు స్థాయిలో పలికాయి మొదటి రకం వైరస్ అనగాకు క్వింటాలకు 11,007 రూపాయలు, రెండో రకం వేరుశనగకు 9,569, మూడో రకం వేరుశనగకు 6,069, ధర నమోదయాయి. అలాగే మినుములు 8,889, ధర పలికింది మార్కెట్కు మొత్తం 8,169 బస్తాల వేరుశనగ వచ్చినట్లు మార్కెట్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# శివనామ స్మరణతో మార్మోగిన దేశాయి పల్లి

**- శ్రీశైలానికి పాదయాత్ర తో బయలుదేరిన శివస్వాములు**





**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని దేశాయి పల్లి గ్రామానికి చెందిన శివస్వాములు పెద్ద ఎత్తున ఇరుముడులు కట్టుకొని జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి దర్శనార్థం పాదయాత్ర చేసుకుంటూ బయలుదేరారు. మొదట స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శివ స్వాములు తల్లిదండ్రుల ఆశీర్వాదంతో, గురు స్వాముల దీవెనలతో,శివనామ స్మరణతో భజనలు చేసుకుంటూ,మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో సాగనంపారు. ఇట్టి కార్యక్రమం లో పూజారి శివకుమార్ స్వామి,రాజు గురుస్వామి నీలప్ప గురుస్వామి గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజి పనులు ప్రారంభించిన సర్పంచ్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఉడ్మలగిద్ద గ్రామంలో దళిత వాడలో అండర్ గ్రౌండ్ పనులను గ్రామసర్పంచ్ సత్యమ్మ ప్రారంబించారు. గ్రామంలో దళిత వాడలో మురికి కాల్వలు లేనందున వార్డు ప్రజలకు నడవడానికి తీవ్ర ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. ఇది గమనించిన సర్పంచ్ పంచాయతి ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీమేరకు పనులను యుద్ధప్రాతిపాదికన పూర్తిచేస్తామని అన్నారు. గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు ప్రజలు సహాకరిస్తున్నందున సంతోషాన్ని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాయప్ప,వార్డు సభ్యులు దానమ్మ,లడ్డీలక్ష్మి, లక్ష్మి,హన్మంతు, మహేష్, రాములు, దొబ్బలిభీంశప్ప, మధు, మహేశ్వరి మరియు సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు రామకృష్ణ, సిపియం గ్రామకార్యదర్శి ప్రకాష్, దొబ్బలికాశప్ప,మాజీ ఉపసర్పంచ్ బుగ్గప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మిరెడ్డి,లడ్డీ రాజు, నర్షిములు, జీలగోపాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : మంత్రి వాకిటి శ్రీహరి



**సూర్య న్యూస్/ ఆత్మకూరు:** కాంగ్రెస్, సీపీఎం అభ్యర్ధులను గెలిపించాలని కోరిన మంత్రి వాకిటి శ్రీహరి, జాన్ వెస్లీ కోరారు. ఆదివారం మున్సిపాలిటీలో విస్తృత పర్యటన చేశారు. 3 వార్డుల్లో సిపిఎం, 7 వార్డుల్లో కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తుంది అని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీలో అభివృద్ధి కోసం రూ.180 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం అని తెలిపారు. రాబోయే మూడేళ్లలో అమరచింత అభివృద్ధికి కృషి చేస్తా అని భరోసా ఇచ్చారు. పొరపాటు చేసి వార్డుల్లో ఓడిపోతే అభివృద్ధి ఆటంకం కలుగుతుంది అని హెచ్చరించారు. అమరచింత మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నాం ఆని జోష్యం చెప్పారు. సిపిఎం సహకారంతో మున్సిపల్ ఎన్నికల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా పాలన చేస్తున్నాం అని తెలిపారు. ఒకప్పుడు అమరచింతను పట్టించుకున్న నాథుడు లేదు అని తెలియజేశారు. ఇప్పటికే అమరచింత మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతుంది అని వాకిటి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధులలో ప్రతి వార్డులలో వార్డు అభ్యర్థులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశం నాగరాజు గౌడ్, మహేందర్ రెడ్డి ,అరుణ్ కుమార్, శ్యామ్, మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పదర మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు చేయాలి.

**పదర. సూర్య న్యూస్ :** పదర మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దైవ దర్శనం కోసం తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు ప్రతిరోజు వస్తు పోతుంటారు. కానీ పదర మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రజలు. భక్తులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ లేక మరుగుదొడ్లు. మూత్రశాల లు. లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని భక్తుల ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమాలరు అధికారులకు. ప్రజా ప్రతినిధులకు తెలిపిన బస్టాండు ఏర్పాటు చేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పదర మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటుచేసి మెరుగైన వసతులు కల్పించాలని పదర మండల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రచార హోరు నరేందరన్న జోరులి

- ఇంటింటా ప్రజలను కలుస్తూ ఓట్ల అభ్యర్థన..
- గతంలో చేసిన అభివృద్ధితో ముందడుగు..
- నరేందర్ కు మద్దతుగా కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి ప్రచారం..
- 8వ వార్డులో ర్యాలీలతో హోరెత్తిన ప్రచారం..
- నరేందర్ కు మద్దతుగా స్థానిక నాయకుల ప్రచారం..





**కోస్గి సూర్య న్యూస్ :** కోస్గి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 8వ వార్డులో నాగులపల్లి నరేందర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కలుస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి కూడా నరేందర్ గెలుపు కోసం వార్డు మొత్తం తిరిగి హస్తం గుర్తుకు ఓటువేసి నరేందర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నాగులపల్లి నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గి మున్సిపాలిటిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. మున్సిపల్ లోని అన్ని వార్డులలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామని,త్వరలోనే పనులు పూర్తి కానున్నాయని అన్నారు. అదే విదంగా వివిధ కమ్యూనిటీ కేంద్రాలను కూడా నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. కోస్గి మున్సిపాలిటీలోని 16 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటువేసి కోస్గి ప్రజలు అభివృద్ధికి బాటలు వేస్తూ,అభివృద్ధిలో భాగం కావాలని కోరారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757